RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

బుధవారం 2 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 360 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

# హస్తంలో హై టెన్షన్!

- తెలంగాణలో హాట్‌టాపిక్‌గా మారిన ఢిల్లీ పరిణామాలు
- మంత్రులంతా ఢిల్లీ బాట పట్టడంతో వేడెక్కిన రాజకీయాలు...
- నేతలు ,మంత్రులు, ముఖ్యమంత్రులు ఢిల్లీ బాట పట్టడం చరిత్రలో తొలి సారి..
- మంత్రివర్గ విస్తరణ జరుగుతుందా...?
- రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి బెడ్సూ ఖాయమైందా...!!



హైదరాబాద్

ఒక్కసారిగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు హస్తినా బాట పట్టడం తో ఢిల్లీలో ఇంకా ఏమైనా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయా అన్న గందరగోళం తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఎక్కడ చూసినా చర్చనీయాంశంగా మారింది. మరికొంతమంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అధిష్టానం ఉద్వాసన పలికి సీనియర్ నేతలకు అవకాశం కలగనిందని.. మరి కొంతమంది కొండ సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించలని యోచిస్తున్నారని వీరిని అందుకే ఢిల్లీకి ఆహ్వానించినట్లు కాంగ్రెస్ వర్గాల్లో కొందరు వెల్లడిస్తున్నారు. అందువల్లనే పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, బట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తోపాటు మంత్రి వర్గాన్ని సీనియర్ నేతలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఉన్న - మిగతా3లో



## భారత జీడీపీ వృద్ధిపై ప్రధాని మోదీ హర్షం

- రాహుల్ గాంధీకి పరోక్షంగా చురకలు
- ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రధాని మోదీ వీడియో సందేశం
- రాహుల్ గాంధీకి పరోక్ష చురకలు
- విపక్షాల అసత్య ప్రచారాలకు జీడీపీ లెక్కలే సమాధానమన్న మోదీ

## బీజేపీ నాయకుల అరెస్టులు

# అప్రజాస్వామికం

- తెలంగాణలో బీజేపీ నాయకులు, కార్యకర్తల అరెస్టులపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం
- నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాస్తోంది
- నల్గొండకు బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలను గృహ నిర్బంధంలో ఉంచడం అప్రజాస్వామికం
- ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి నిరసన తెలిపేందుకు, తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు హక్కు ఉంటుంది
- ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, ప్రశ్నలు అడిగిన వారినే అరెస్టు చేస్తున్నారు

హైదరాబాద్

బీజేపీ కార్యకర్తల అరెస్ట్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి నిరసన తెలిపేందుకు, తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు హక్కు ఉంటుందని, కానీ తెలంగాణలో ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ, వైఫల్యాలను ప్రశ్నించినందుకు, జవాబుదారీతనం కోరినందుకు ప్రతిపక్ష నాయకులను నిర్బంధిస్తున్నారంటూ కేంద్ర మంత్రి మండిపడ్డారు. బాధితులను పరామర్శించడానికి నల్గొండకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు, ఎమ్మెల్యేలు, ఇతర సీనియర్ బీజేపీ నాయకులను గృహ - మిగతా3లో





## ఎన్‌పీఎస్‌లో భారీ మార్పులు

- 5 కొత్త కేటగిరీలు.. అక్టోబర్ 1 నుంచి రూ.200 ఛార్జీ!
- ఎన్‌పీఎస్ పథకాలకు కొత్త వర్గీకరణ విధానం
- ఈక్విటీ ఆధారంగా ఐదు కేటగిరీలు
- అక్టోబర్ 1 నుంచి రూ.200 చేరిక ఛార్జీ
- రూ.50 చొప్పున నాలుగు విడతల్లో వసూలు

# థౌజండ్‌వాలా



- వెయ్యి కౌంట్ దాటిన రేవంత్!
- గాంధీభవన్‌లో సంబురం..
- అపోజిషన్‌లో గరంగరం
- తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకుంది.
- కాంగ్రెస్ సంబరాలు నిర్వహిస్తుండగా, బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర విమర్శలు చేస్తున్నాయి.
- ఆరు గ్యారంటీలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలపై అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం మొదలైంది.

హైదరాబాద్

రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా పవర్‌ఫుల్ ట్రంప్‌కార్డ్ చేతిలో ఉంది. రాష్ట్రం విడిపోయేటప్పుడు పవర్లో ఉన్న పార్టీగా మరో మేజర్ ఎడ్వాంటేజ్ కూడా ఉంది. కానీ, కొత్త రాష్ట్రంగా ఏర్పడ్డ తర్వాత రెండుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి.. అపోజిషన్‌కే పరిమితమైంది. అందుకే, థర్డ్ టైమ్ జరిగిన పోరులో జనామోదం పొంది థంపింగ్ విక్టరీ కొట్టి, ఆ కిక్కును ఫుల్‌టుఫుల్ ఎంజాయ్ చేసింది తెలంగాణలో హస్తం పార్టీ. అందుకే, రేవంత్ పాలనకు వందరోజులు పూర్తయినప్పుడు, ఏడాది కంప్లీట్ ఐనప్పుడు పెద్దసైజు జాతరలా ఘనంగా జరిగాయి సెలబ్రేషన్స్. విమర్శలొచ్చినా వెనక్కు చూడకుండా ముందుకే ఉరికారు సీఎం రేవంత్‌రెడ్డి. కట్‌చేస్తే, ఇప్పుడు వెయ్యిరోజుల మైల్‌స్టోన్‌ని టచ్ చేశారు. - మిగతా3లో

## 'శుద్ధీకరణ' పేరుతో సామాజిక అవమానం




- ప్రశ్నిస్తే ఎఫ్ఐఆర్‌లతో రాజకీయ ప్రతీకారం
- ఖర్గే నిలిచిన వేదికను 'శుద్ధి' చేయడం దళిత ఆత్మగౌరవంపై దాడి
- అంటరానితనాన్ని ప్రశ్నించిన రాహుల్‌పై కేసులా?.. ఇదెక్కడి న్యాయం?:
- ఎన్ని ఎఫ్ఐఆర్‌లు పెట్టినా సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పోరాటాన్ని ఆపలేరు
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్

దేశ రాజకీయాల్లో ప్రస్తుతం జరుగుతున్నది కేవలం కాంగ్రెస్– బీజేపీల మధ్య అధికార పోరాటం కాదని, రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వానికి సామాజిక వివక్షకు మధ్య, ప్రజాస్వామ్య ప్రశ్నకు అధికార దమనానికి మధ్య జరుగుతున్న సైద్ధాంతిక సంఘర్షణ అని తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగించిన వేదికపై అనంతరం నిర్వహించిన 'శుద్ధీకరణ' కార్యక్రమాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశంలోని అత్యున్నత దళిత - మిగతా3లో



## విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లు ఉపసంహరణ

- కఠిన చర్యలు ఉండవు : జేపీ నడ్డా
- సీజేపీ ఆధ్వర్యంలో జరిగిన నిరసనలకు సంబంధించిన కేసులపై కేంద్రం కీలక ప్రకటన
- ఢిల్లీలో నమోదైన అన్ని కేసులను వెనక్కి తీసుకుంటామని నడ్డా వెల్లడి

## సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

- నీట్ పేపర్ లీకేజీ ఆందోళనకారులపై ఎఫ్ఐఆర్‌లు ఎత్తివేత..
- ఢిల్లీతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆందోళనలో పాల్గొన్నవారిపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు రద్దు
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 142ను ఉపయోగించి కోర్టు ఈ నిర్ణయం
- ఆందోళనల్లో పాల్గొన్న యువత, విద్యార్థులకు భారీ ఊరట
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని బెంచ్ ఈ తీర్పు వెల్లడి



మహాన్ న్యూస్

## ఘనంగా ముగిసిన అన్నాభౌ సాఠే జన్మదిన వేడుకలు.

**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక.**
**తేదీ,:31-8-2026** కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు. నిర్మల్ జిల్లా కుబీర్ మండలం బెల్గాం గ్రామంలో చివరి రోజు ముగిసిన లోక్ షాహిర్ అన్నాభౌ సాఠే ( తుకారాం భౌరావ్ సాఠే) అంగరంగ వైభవంగా జరిగిన 106 వ జయంతి ఉత్సవ వేడుకలు. భారత దేశంలోని మహారాష్ట్రకు చెందిన ప్రముఖ దళిత సాహిత్య వ్యవస్థాపకుడు, సంఘ సంస్కర్త, విప్లవ కవి. ఆగష్టు 1,1920 న మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లా, వాల్వా తాలూకాలోని వాటేగావ్ గ్రామంలో జన్మించారు. కుల వివక్ష కారణంగా బడికి వెళ్ళలేకపోయారు. కేవలం ఒకటిరెండు రోజులు మాత్రమే పాఠశాలకు వెళ్ళ గలిగారు. అయినప్పటికీ తన స్వయంకృషితో గొప్ప సాహిత్యవేత్తగా ఎదిగారు. సామాజిక, రాజకీయ జీవితం. తొలినాళ్లలో కమ్యూనిస్ట్ పార్టీ సీ పీ ఐ ప్రభావంతో మార్క్సిస్ట్ భావాలను అలవర్చుకున్నారు. ఆ తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనల ద్వారా అంబేద్కరైట్గా మారారు. 1944 లో అమర్ షేక్. దత్తా గవాంకర్లతో కలిసి,లాల్ బావటా కళా పతకం, స్థాపించి ప్రజల కోసం చైతన్య పోరాటాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా సిందే చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ ఎన్ గోవర్ధన్, ఉప సర్పంచ్ బి సోనీ, వైజ్యనాథ్, సురేష్, వార్డ్ మెంబర్ బి ప్రియాంక, మహాన్ న్యూస్ జిల్లా అధ్యక్షులు నల్లోల్ల లక్ష్మణ్, జిల్లా జనరల్ సెక్రటరీ మచ్చల మధు, బి శ్రీనివాస్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్. వినోద్, బి చంద్రకాంత్, కే గంగాధర్, కే ఆనంద్, కే చందర్ రెడ్డి, ఎమ్ దిగంబర్, ఎం శంకర్, బి పరశురాం, బి శంకర్, సిహెచ్ చందు, సిహెచ్ సాయినాథ్, సిహెచ్ గణేష్, సిహెచ్ మహేష్, బి శంకర్, బి లక్ష్మణ్, బీ దత్తు, బి దిగంబర్, బి సాయినాథ్, బి శేషారావు, బి జ్ఞానేశ్వర్, బి పరమేశ్వర్, బి రామేశ్వర్, బి ఉన్కేశ్వర్, బి పరుశురాం,బి జయరాం, బి సీతారాం, బి గంగాధర్, కే సంజు, బి మారుతి, విద్యార్థిని విద్యార్థులు, చిన్నపిల్లలు నృత్యాలతో గ్రామస్తులను ఆనందపరిచారు. మహిళలు బారీగా తరలివచ్చి రాత్రి సమయంలో శోభాయాత్రను విజయవంతం చేశారు.



## నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మండల్ అంజని తండా గ్రామ పంచాయతీ లో కల్లు నిషేధ తీర్మానం



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేది :1-9-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్.** గ్రామ పెద్దలు సర్పంచ్ వార్డ్ మెంబెర్ కమక్షంలో నిర్ణయం తీస్కొని యువతను మత్తు పనియాలు సేవించకుండా ఆదర్శ గ్రామ పంచాయతీ గా నిలవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది

## రెండున్నర సంవత్సరాలలో ఘణనీయమైన అభివృద్ధి సాధించాం....

గొల్లమాడ గ్రామ అభివృద్ధికి కోటి 64 లక్షల రూపాయల నిధులు...

ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ గారు....



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ :31-9-2026 ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. రెండున్నర సంవత్సరాల్లో నియోజకవర్గంలో ఘణనీయమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ గారు అన్నారు మంగళవారం నర్సాపూర్ -+ మండలంలోని గొల్లమాడ గ్రామంలో 25 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న బీరప్ప ఆలయానికి భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో పెద్ద చెరువు మరమ్మత్తులకు 24 లక్షల రూపాయల నిధులు, గోదాం నిర్మాణానికి 30 లక్షలు, సీసీ రోడ్లు మహిళా సమైక్య భావనల నిర్మాణానికి నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు గ్రామానికి కోటి 64 లక్షల రూపాయలు నిధులు ఇచ్చామని చెప్పారు. గత పది సంవత్సరాల కాలంలో అభివృద్ధి జరగకపోవడంతో నియోజకవర్గంలో పెద్ద మొత్తంలో రోడ్లు దెబ్బతిన్నాయని చెప్పారు. హమ్ పథకంలో రోడ్లకు నిధులు తేవడం జరిగిందని, కుంటాల నుండి గొల్లమడ వరకు రోడ్డు నిర్మాణానికి 25 కోట్ల నిధుల ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తానని చెప్పారు. కళ్యాణ మండపంలో వంటశాల భోజనశాల కోసం, వి బి జి రామ్ జి పథకంలో నిధులు ఇవ్వడం జరుగుతుందన్నారు. శివాలయ నిర్మాణానికి నిధులు అడగగా, ట్రస్ట్ ఏర్పాటు చేసుకొని సంబంధిత ఫండ్ కడితే త్వరలోనే మంజూరు చేయిస్తానని చెప్పారు. గ్రామంలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని త్వరలో అధికారులను గ్రామానికి పంపించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం మున్నూరు కాపు సంఘ సభ్యుల ఆహ్వానం మేరకు వారి వద్దకు వెళ్లి మున్నూరు కాపు సంఘ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచులు, మండల సీనియర్ నాయకులు , అధికారులు కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## వెల్టూర్ గ్రామ ఉపసర్పంచ్ పవిత్ర మృతి..

కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 1** సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామ ఉపసర్పంచ్ నాయి కోటి పవిత్ర అనారోగ్యంతో గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న సంగారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు చింత ప్రభాకర్ గారు వెల్టూర్ గ్రామానికి వెళ్లారు. ఈ సందర్భంగా పవిత్ర మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు .. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. పవిత్ర మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొంట కిష్టయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, సీనియర్ నాయకులు గడీల సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచులు గడ్డమీద సత్యనారాయణ, పబ్బతి లక్ష్మారెడ్డి, యాదయ్య, మధు, పాపయ్య, వార్డు సభ్యులు, గ్రామ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండున్నర సంవత్సరాలలో ఘణనీయమైన అభివృద్ధి సాధించాం.



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేది :1-9-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్.** గొల్లమాడ గ్రామ అభివృద్ధికి కోటి 64 లక్షల రూపాయల నిధులు. ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ గారు. రెండున్నర సంవత్సరాల్లో నియోజకవర్గంలో ఘణనీయమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ -జి మండలంలోని గొల్లమాడ గ్రామంలో 25 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న బీరప్ప ఆలయానికి భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో పెద్ద చెరువు మరమ్మత్తులకు 24 లక్షల రూపాయల నిధులు, గోదాం నిర్మాణానికి 30 లక్షలు, సీసీ రోడ్లు మహిళా సమైక్య భావనల నిర్మాణానికి నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు గ్రామానికి కోటి 64 లక్షల రూపాయలు నిధులు ఇచ్చామని చెప్పారు. గత పది సంవత్సరాల కాలంలో అభివృద్ధి జరగకపోవడంతో నియోజకవర్గంలో పెద్ద మొత్తంలో రోడ్లు దెబ్బతిన్నాయని చెప్పారు. హమ్ పథకంలో రోడ్లకు నిధులు తేవడం జరిగిందని, కుంటాల నుండి గొల్లమడ వరకు రోడ్డు నిర్మాణానికి 25 కోట్ల నిధుల ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తానని చెప్పారు. కళ్యాణ మండపంలో వంటశాల భోజనశాల కోసం, వి బి జి రామ్ జి పథకంలో నిధులు ఇవ్వడం జరుగుతుందన్నారు. శివాలయ నిర్మాణానికి నిధులు అడగగా, ట్రస్ట్ ఏర్పాటు చేసుకొని సంబంధిత ఫండ్ కడితే త్వరలోనే మంజూరు చేయిస్తానని చెప్పారు. గ్రామంలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని త్వరలో అధికారులను గ్రామానికి పంపించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం మున్నూరు కాపు సంఘ సభ్యుల ఆహ్వానం మేరకు వారి వద్దకు వెళ్లి మున్నూరు కాపు సంఘ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచులు, మండల సీనియర్ నాయకులు , అధికారులు కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## రెండున్నర సంవత్సరాలలో ఘణనీయమైన అభివృద్ధి సాధించాం.



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేది :1-9-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్.** గొల్లమాడ గ్రామ అభివృద్ధికి కోటి 64 లక్షల రూపాయల నిధులు. ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ గారు. రెండున్నర సంవత్సరాల్లో నియోజకవర్గంలో ఘణనీయమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ -జి మండలంలోని గొల్లమాడ గ్రామంలో 25 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న బీరప్ప ఆలయానికి భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో పెద్ద చెరువు మరమ్మత్తులకు 24 లక్షల రూపాయల నిధులు, గోదాం నిర్మాణానికి 30 లక్షలు, సీసీ రోడ్లు మహిళా సమైక్య భావనల నిర్మాణానికి నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు గ్రామానికి కోటి 64 లక్షల రూపాయలు నిధులు ఇచ్చామని చెప్పారు. గత పది సంవత్సరాల కాలంలో అభివృద్ధి జరగకపోవడంతో నియోజకవర్గంలో పెద్ద మొత్తంలో రోడ్లు దెబ్బతిన్నాయని చెప్పారు. హమ్ పథకంలో రోడ్లకు నిధులు తేవడం జరిగిందని, కుంటాల నుండి గొల్లమడ వరకు రోడ్డు నిర్మాణానికి 25 కోట్ల నిధుల ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తానని చెప్పారు. కళ్యాణ మండపంలో వంటశాల భోజనశాల కోసం, వి బి జి రామ్ జి పథకంలో నిధులు ఇవ్వడం జరుగుతుందన్నారు. శివాలయ నిర్మాణానికి నిధులు అడగగా, ట్రస్ట్ ఏర్పాటు చేసుకొని సంబంధిత ఫండ్ కడితే త్వరలోనే మంజూరు చేయిస్తానని చెప్పారు. గ్రామంలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని త్వరలో అధికారులను గ్రామానికి పంపించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం మున్నూరు కాపు సంఘ సభ్యుల ఆహ్వానం మేరకు వారి వద్దకు వెళ్లి మున్నూరు కాపు సంఘ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచులు, మండల సీనియర్ నాయకులు , అధికారులు కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## తానూరు మండల కేంద్రంలో సప్త తాళ కార్యక్రమం ప్రారంభం



**నిర్మల్ జిల్లా, మహాన్ న్యూస్, శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం సెప్టెంబర్ 01** నిర్మల్ జిల్లా తానూరు మండలం తానూరులో శ్రీ విట్టలేశ్వర ఆలయంలో తాళ సప్త ప్రారంభం అయ్యింది.శ్రావణమాసం సందర్భంగా ఈ సప్త కార్యక్రమం ఈ రోజు నుండి వారం రోజుల వరకు ఈ సప్త కార్యక్రమం కొనసాగుతుంది. శ్రీ విట్టళేశ్వర ఆలయంలో ఈ సప్త కార్యక్రమం 103 సంవత్సరాల నుండి నిర్వహించడం జరుగుతుందియని ఆలయ అర్చకులు సచిన్ పాటకు గారు తెలిపారు. పండరిపురం శ్రీ విట్టలేశ్వర ఆలయం లో ఎలాంటి పూజలు నిర్వహిస్తారో అలానే ఈ తానూరు మండలం శ్రీ విట్టళారుక్మాయ్ ఆలయం లో కూడా అలానే పూజలు నిర్వహించడం జరుగుతుందియని ఆలయ అర్చకులు తెలిపారు.ఈ సప్త కార్యక్రమంలో తానూరు గ్రామ ప్రజలు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొనడం జరుగుతుంది.

## మహారాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి శ్రీ అశోక్ చవాన్ కి శాలువాతో సన్మానం.



**నిర్మల్ జిల్లా మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక.** తేది :31-8-2026 నిర్మల్ జిల్లా మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక స్టాఫర్ నల్లోల్ల లక్ష్మణ్, మచ్చల మధు శాలువాతో సన్మానం. మాజీ ముఖ్య మంత్రి మహన్ న్యూస్ టి వై జె ఎఫ్ నిర్మల్ జిల్లా ప్రెసిడెంట్ నల్లోల్ల లక్ష్మణ్. జిల్లా జనరల్ సెక్రెటరీ మచ్చల మధు. మహన్ న్యూస్ సబ్ ఎడిటర్ రంగారెడ్డి జిల్లా టి వై జె ఎఫ్ అయిన ఇ డా సత్యనారాయణ. మహన్ న్యూస్ సీఈఓ ఇడా సుజాత, అయిన సెంట్రల్ కమిటీ ఉమెన్ సెల్ అధ్యక్షులు వారి సమక్షంలో మాజీ ముఖ్యమంత్రి అయిన అశోక్ చవాన్ ప్రస్తుతం బిజెపి రాజ్యసభ సభ్యుడు అశోక్ చవాన్ కి మర్యాదపూర్వకంగా నల్లోల్ల లక్ష్మణ్, మచ్చల మధు,శాలువాతో సత్కరించి వారి యొక్క దీవెనలు పొందారు.

## విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ మందిర్ విద్యాలయాల పాత్ర కీలకం....



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :01-09-2026 ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్.** నైతికతతో కూడిన విద్యే సమాజానికి ఆదర్శ పౌరులను అందిస్తుందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు అన్నారు... ముధోల్ మండల కేంద్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ గణిత విజ్ఞాన, సంస్కృతి మహోత్సవశీ రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్--2026 పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ గారు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోటీల్లో గెలుపు, ఓటములు సహజమని, విద్యార్థులు గెలుపు కోసం నిరంతరం కృషి, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడంతో పాటు సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడంలో శిశు మందిర్ విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.నైతిక విలువలతో కూడిన విద్యాభ్యాసం విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడుతుందని, అలాంటి విలువలను అందించడంలో శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలు ప్రత్యేకంగా కృషి చేస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డ శిరీషకు న్యాయం చేయాలి

-- నిందితుడిని ఎన్కౌంటర్ చేయాలి ఏ బి వి పి రాజేష్ డిమాండ్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం సెప్టెంబర్ 01** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మహేశ్వరం శాఖ ఆధ్వర్యంలో గిరిజన బిడ్డ శిరీషకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిందితుడి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర వనవాసి కన్వీనర్ రాజేష్ మాట్లాడుతూ, గిరిజన యువతి శిరీషపై జరిగిన అత్యంత దారుణ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు బాధ్యుడైన నిందితుడిపై చట్టప్రకారం అత్యంత కఠిన చర్యలు తీసుకొని త్వరితగతిన శిక్ష అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజేష్ మాట్లాడుతూ, “గిరిజన బిడ్డలు ఈ సమాజంలో భద్రంగా తిరగకూడదా? గిరిజనులు బాగుపడకూడదా?” అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గిరిజనులపై జరుగుతున్న దారుణాలను అరికట్టడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలని కోరారు. అలాగే, ఈ ఘటనలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాలు నగర్ కార్యదశ్ ప్రణీత్ సయిాద్, అభ్లీష, రోహిత్,సాయి కార్తీక్, చింటూ,శృతి నిర్వహిస్తామని హెచ్చరించారు. ఏబీవీపీ డిమాండ్లు: శిరీష హత్య కేసులో నిందితుడిపై అత్యంత కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలి. గిరిజన మహిళలు, విద్యార్థుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. జై భారత్ -- జై వనవాసి -- జై ఏబీవీపీ

మహాన్ న్యూస్

# పుట్టపర్తి నారాయణచార్యులు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

స్వర్గస్తులు పుట్టపర్తి నారాయణ చార్యులు గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 28 మార్చ్ 1914 రోజున జన్మించినారు మరణము, 1 సెప్టెంబర్ 1990 రోజున మరణము ఒక తెలుగు కవి అతని సంగీతం సాహిత్యం మూర్తి వహించిన వ్యక్తిత్వం అతనిది అతను పలుకు పలుకులో మధురిమ పలుకుతుంది ఆధునిక మహాకావ్యంగా పలువురు పండితులు అభివర్ణించి శివతాండవ కావ్యం సృష్టికర్త తెలుగు సాహితీకారులలో అగ్ర ధన్యుడు బహుభాషా కోవిదుడు పుట్టపర్తి నారాయణాచార్యులు ఆ కావ్యంలో అతను సాధించిన అలయాత్మక సౌందర్యం చెప్పుకోదగినది అందుకే ఆ కావ్యాన్ని ఆధునిక మహాకావ్యంగా పలువురు పండితులు అభివర్ణిస్తారు జననము నారాయణ చార్యులు 28 మార్చ్ 1914 రోజున అనంతపురం జిల్లా అనంతపురం మండలంలోని చెయ్యదు గ్రామంలో జన్మించినాడు మరణము, 1 నవంబర్ 1990 వయస్సు 76 సంవత్సరములు మరణ స్థలము కడప మరణ కారణము గుండెపోటు వృత్తి తెలుగు అధ్యాపకులు కవి పిల్లలు ఐదుగురు కుమార్తెలు ఒక కుమారుడు తల్లితండ్రులు శ్రీనివాసాచార్యులు తండ్రి లక్ష్మీదేవి మెండమ్మ తల్లి జీవిత విశేషాలు పుట్టపర్తి నారాయణచార్యులు 28 మార్చ్ 1914 రోజున అనంతపురం జిల్లా అనంతపురం మండలంలోని చెయ్యదు గ్రామంలో జన్మించినాడు అతని తండ్రి శ్రీనివాసాచార్యులు తల్లి కొండమ్మ గొప్ప సంస్కృత ఆంధ్ర పండితులు అసలు వారి ఇంటిపేరు తిరుమల వారు శ్రీకృష్ణదేవరాయల రాజగురువు తిరుమల తాతాచార్యుల వంశం వారిది తాతాచార్యులు గొప్ప శాస్త్ర పండితుడు అతని గురించి కొందరు అల్ప బద్ధుల వల్ల హాస్య కథలు పుట్టాయి ఆ తరువాత వారి వంశీయులు చిత్రావతి తీరంలో పుట్టపర్తి లో ఉండడం వల్ల ఇంటి పేరు పుట్టపర్తి అయింది నారాయణ చార్యులు చిన్న వయసులోనే భారతం భాగవతం పురాణాలతో పాటు సంగీతం కూడా నేర్చుకున్నారు అతను తిరుపతి సంస్కృతిక కళాశాలలో సంస్కృతం నేర్చుకున్నారు కపిల స్థానం కృష్ణమాచార్యులు డిటి తాతాచార్యులు లాంటి గొప్ప సంస్కృత పండితుల వద్ద వ్యాకరణం చందస్సు తదితరాలు నేర్చుకున్నాడు పెనుగొండలో రంజకం మహాలక్ష్మమ్మ దగ్గర భరతనాట్యం నేర్చుకున్నాడు సంగీతం సాహిత్యం నాట్యం అతను త్రివేణి సంగమంలో మిలతమయ్యాడు చిన్నప్పుడు నాటకాలలో ఆడవేషాలు వేయడమే గాక సన్నివేశాల మధ్య తెరలేచే లోపు నాట్యం చేసేవారు పెనుగొండలో ఫిట్ దొరసాని వద్ద ఆంగ్ల సాహిత్యం నేర్చుకున్నాడు ప్రొద్దుటూరు వీరి అత్తగారి ఊరు అర్ధాంగి పేరు పుట్టపర్తి కనకవల్లి మొదట అతను పనిచేసింది అనంతపురంలో అప్పటికి ఇంకా స్వాతంత్రం రాలేదు ఆ కళాశాల ప్రిన్సిపాల్ మీనానికి సమయం దొరికితే చాలు ఆంగ్లేయుల్ని తనివి తీర పొగడడం గాంధీ వంటి వారిని తిట్టడం పరిపాటిగా ఉండేది అది సహించలేని పుట్టపర్తి అతనితో వాగ్వాదానికి సిద్ధపడడమే గాక ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి కొన్నాళ్లు తిరుమల స్కూల్లో కొన్నాళ్లు ఢిల్లీలోనూ ప్రొద్దుటూరులోనూ పనిచేసే చివరకు కడపలో స్థిరపడ్డాడు కడపలో శ్రీ రామకృష్ణ ఉన్నత పాఠశాలలో అతను ఉపాధ్యాయుడుగా పనిచేశాడు సాహితీ సృష్టి అంతా కడపలోనే జరిగింది అతను బహుభాషా వేత్త అనేక భాషల్లో పండితులు తులు ఫ్రెంచ్ పరిచయం లాంటి 14 భాషలు నేర్చుకున్నాడు అతను పాళీ బౌద్ధ జైన సాహిత్యాలు భాషలో మంచి ప్రావీణ్యం ఉండేది వారి కుమార్తె పుట్టపర్తి నాగపద్మిని ఇచ్చిన సమాచారం ప్రకారం అతను చేసిన అనువాదాలు అవధీ భాష నుండి తులసీదాస్ రామాయణం బ్రిడ్జ్ భాష నుండి సూరదాస్ రసహన్ మొదలైన వారి రచనలు పాత అవధి బ్రిడ్జ భోజ్ పూరి భాషల మిశ్రమం నుండి కబీర్ దోహాల హిందీ పుట్టపర్తి అనేక ప్రసిద్ధ తమిళ కన్నడ మలయాళం మరాఠీ సంస్కృతం కావ్యాలను తెలుగులోనికి అనువదించాడు ఉర్దూలో హంసరాజ్ రహబార్ కురాసిన నవలలను సంఘర్షణ పేరుతో తెలుగులో అనువదించినాడు రిషికేశ్లో అతను పాండిత్యాన్ని పరీక్షించిన శివానంద సరస్వతి అతనుకు సరస్వతీపుత్ర బిరుదు ఇచ్చారు అతనుకు లెక్కలేనని సత్కారాలు జరిగిన ఎన్ని బిరుదులు వచ్చినా ఈ ఒక్క బిరుదునే గొప్ప గౌరవంగా భావించి అతను ఉంచుకున్నాడు లీవ్స్ ఇన్ ది విండ్ దుర్యోధనుడి కథ ఆధారంగా వ్రాసిన ది హీరో ఆంగ్లంలో అతను స్వంత రచనలు అతను ఆంగ్లంలో మరిన్ని రచనలు చేసి ఉండేవారే అతనికి ఆంగ్లం నేర్పిన బిజెపి అనే దొరసాని అప్పటి పెనుగొండ సబ్ కలెక్టర్ భార్య ఆమెకేం బ్రిడ్జి యూనివర్సిటీలో బ్రౌన్సింగ్ పై రీసెర్చ్ చేసి డాక్టర్ హెడ్ పొందింది అప్పట్లో ఇతను వ్రాసిన లీవ్స్ ఇన్ ది విండ్ కావ్యం చూసి హరేంద్రనాథ్ చటోపాధ్యాయ పెద్ద కితాబు ఇచ్చాడు అయితే పిట్ దొరసాని మాత్రం ఇంగ్లీషులో వ్రాయడానికి అనేకమంది ఇండియన్స్ ప్రయత్నించి ఫెయిల్ అయినారు మీరంతా కష్టపడినా మిమ్మల్ని క్లాసికల్ రైటర్స్ ఎవరు గౌరవించరు అందుకే బాగా చదువుకో అని ఇంగ్లీషులో వ్రాసే చాపల్యం పెంచుకోవద్దు అని చెప్పింది దాంతో అతను చాలా రోజులు ఆ ప్రయత్నమే చేయలేదు ఐటిఆర్ తర్వాత చాలా కాలానికి భాగవతాన్ని ఇంగ్లీషులోకి అనువదించడంతో పాటు ది హీరో నాటకాన్ని వ్రాశారు కథంతా స్వీయ కల్పితమే అతను చరిత్రను ఎంత లోతుగా అధ్యయనం చేశాడంటే చరిత్రకారులకు అతను పట్ల గొప్ప గౌరవం ఉండేది ఒకసారి అతనుకు కమ్యూనిస్టులు సన్మానం చేసినప్పుడు ఆంధ్రుల చరిత్రలో గాఢమైన అభినేషయమున్న మల్లంపల్లి సోమశేఖర శర్మ అతను చారిత్రకునిగా గౌరవిస్తానని సందేశం పంపాడు

పుట్టపర్తి నారాయణాచార్యులు



తర్వాత పుట్టపర్తి చారిత్రలకు ఇరుకున పెట్టిన సందర్భాలు చాలానే ఉన్నవి ఒకసారి అనంతపురం కళాశాలలో చరిత్ర అధ్యాపకుని ఒకరిని ఒక శాసనం గురించి ప్రస్తావిస్తూ సంపెట నరపాల సార్వభౌముడు పచ్చి సింహాద్రి జయశీల జేర్పునాడు అని ఉంది కదా వీడెవడు ఈసంపేట నరపాల గాడు అని అడిగి అతని దిగ్భ్రాంధుడయ్యాడు నిలబడిపోతే తనే సనాత సమాధానం చెప్పాడు శ్రీకృష్ణదేవరాయ లేనయ్య వాళ్ల వంశం తులవంశం ఇంటివాళ్లు సంపెట వాళ్ళు అని భారత ప్రభుత్వం అతనికి పద్మశ్రీ పురస్కారాన్ని ఇచ్చింది అయితే అతను నిజానికి జ్ఞానపీఠ అవార్డు పొందడానికి అన్ని విధాల అర్హులు నవని అతను అవార్డు రాకపోవడం తెలుగు వారి దురదృష్టమని పలువురు పండితులు భావిస్తారు దేశంలోని అన్ని ప్రాంతాలలో హైదరాబాదు చెన్నై కలకత్తా లాంటి అన్ని నగరాలలో అతను సత్కారాలు పొందాడు శ్రీ వెంకటేశ్వర శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయా లు అతనుకు డిలిట్ ప్రధానం చేశాయి అతను కడపలోని రామకృష్ణ హై స్కూల్ లో టీచర్ గా పనిచేసి, 1 సెప్టెంబర్ 1990లో స్వర్గస్తులు అయ్యారు 1991లో ప్రొద్దుటూరులో వీరి రాత్రి విగ్రహము 2007లో మరో కాన్స విగ్రహము 2021 మార్చి 28న వారి 107వ జయంతి నాడు ఆగస్టు ఈశ్వర ఆలయంలో పుట్టపర్తి శివతాండవం రచించిన చోటే మరొక రాతి విగ్రహాన్ని సూచించారు ఈరోజు పుట్టపర్తి నారాయణ చార్యులు గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య పోరు కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి

## మా చేనేత బిడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పెడన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బండారు ఆనంద్ ప్రసాద్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మీ కర్నాటి



ఈరోజు జన్మదిన జరుపుకుంటున్న మా చేనేత ముద్దుబిడ్డ మా నేత ముద్దుబిడ్డ పెడన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బండారు ఆనంద్ ప్రసాద్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మీ సోదరుడు కర్నాటి మనోహర్ మహేశ్వరం ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ కమిటీ మాజీ చైర్పర్సన్ బండారు ఆనంద్ ప్రసాద్ గారు ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ మీరు భవిష్యత్తులో మంచి రాజకీయ నాయకుడిగా ఎదిగి ఒక ఎమ్మెల్యే గా ఒక ఎమ్మెల్సీగా ఒక పార్లమెంటు సభ్యునిగా ఒక రాజ్యసభ సభ్యునిగా మీరు ఎదగాలని కోరుకుంటూ నిన్ను అభిమానించే ఆల్ ఇండియా రివర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం మీరు మా చేనేత కోసం మా నేత కోసం అహర్నిశలు కృషి చేస్తూ నేత కార్మికులకు చేనేత కార్మికులకు చేదోడు వాదోడుగా ఉంటూ చేయూతనిస్తూ వారికి నేసిన నేతకు గిట్టుబాటు ధర కల్పించడంలో మీయొక్క కృషి మీ యొక్క పట్టుదల అభినందనీయం మరియు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మన నేత కార్మికులకు చేనేత కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అభివృద్ధి ప్రదాత విశ్వ నగర విజేత అమరావతిని ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన అమరావతిగా తీర్చిదిద్దుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి మా నేత కార్మికుల తరపున మా చేనేత కార్మికుల తరఫున మీరు మా వారికి చేస్తున్న కృషికి అభినందనలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు ఆనంద్ ప్రసాద్ గారు మీరు కూడా మన నేత కార్మికులకు చేనేత కార్మికులకు చేయూతనిస్తూ వారి కళ్ళల్లో దీపావళి వెలుగులు నింపాలని కోరుకుంటూ ఈ రోజు జన్మదినము జరుపుకుంటున్న మీకు అభినందనలు శు భాకాంక్షలు తెలుపుతూ మీరు మరిన్ని పుట్టినరోజులు జరుపుకొని నిండు నూరేళ్లతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ నిన్ను అభిమానించే ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ శ్రీ మం జో దారి గారు మరియు మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు గార్ల చేతుల మీదుగా మైనార్టీ మహిళలకు ఆర్థిక చేయూత చెక్కుల పంపిణీ.



**మహాన్ న్యూస్ సెప్టెంబర్ 1 పత్రిక విలేకరి కుర్ర రవీందర్ గౌడ్ మేడ్చల్ జిల్లా.** ఈరోజు సెప్టెంబర్ 1న కలెక్టర్ ఆఫీసులో మైనార్టీ మహిళలకు ఆర్థిక చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి అగ్రశ్రేణి నాయకులు మరియు శ్రేయశీల నాయకులు పట్నం మహేందర్, ఎమ్మెల్యే గాంధీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రష్ యాదవ్, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్, మరియు గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ యాదవ్ సీనియర్ నాయకులు విజయశేఖర్ రెడ్డి, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఆర్థిక చేయుట అనేది మహిళల ఆర్థిక స్వా వ లంబ నకు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది మహిళలకు ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి కుటుంబాలకు భరోసా కల్పించడం లక్ష్యం మహిళలు స్వయంగా ఉపాధి అవకాశాలను సృష్టించుకొని ఆర్థికంగా బలే పడేలా ప్రోత్రయించడం జరుగుతుంది ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆలోచన విధానంలో మహిళల సాదా కారితకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది మహిళల ఆర్థికంగా బలపడితే కుటుంబం సమాజం మరింత బలపడుతుందని లక్ష్యంతో సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం ముందుకు తీసుకు వెళుతుంది మహిళాభివృద్ధి--- కుటుంబ అభివృద్ధి, సమాజాభివృద్ధి.

## రూరల్ మండలాల అధ్యక్షులు ఎంపికకు అభిప్రాయ సేకరణ చేపట్టిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్.




**మహాను న్యూస్ సెప్టెంబర్ 1 విలేకరి కుర్ర రవీందర్ గౌడ్.** కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం కోసం ఈరోజు మండలాల వారిగా అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ అభిప్రాయ సేకరణ కరీంనగర్ జిల్లా చొప్పదండు ఎమ్మెల్యే శ్రీ మేడిపల్లి సత్యం గారి ఆధ్వర్యంలో పిసిసి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు మండల అధ్యక్ష పదవిని ఆశిస్తున్న స్థానిక కాంగ్రెస్ నాయకుల వివరాలను సేకరించి ఒక్కొక్కరి అభిప్రాయాలను శ్రీశైలం గౌడ్ గారు స్వయంగా తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి గురించి, ప్రజా పాలనలో ప్రజలకు నాయకునిగా ఎంతవరకు దగ్గరయ్యారు, క్రమశిక్షణతో కూడిన కార్యకర్తగా ఎన్ని మార్కులు సాధించారు పార్టీకి ఏ విధంగా తోడ్పాటు అందించారు, కష్టకాలంలో పార్టీని భుజాలపై ఏ విధంగా ఆదుకున్నారు, పార్టీని నిలబెట్టడానికి, పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉన్నారా లేదా ఉంటే ఎంత మందితోని, పార్టీలో పై శ్రేణులతో, క్రింది శ్రేణులతో ఉన్న నాయకులతో కార్యకర్తగా మీ బాధ్యతను ఎలా ఎలా వాయించారు, మహిళా కార్యకర్తల హక్కులు మరియు రక్షణలో మీ వంతు బాధ్యతను ఏవిధంగా నిర్వర్తించారు, . ... మొదలగునవి అన్ని కోణంలో నుంచి పరిగణలోకి తీసుకొని నాయకునికి ఉండవలసిన లక్షణాలు రూరల్, మండల్ అధ్యక్షునిగా ఆరువత ఉన్న వారిని మాత్రమే పిసిసి అధ్యక్షుడు మరియు కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానం ఎంపిక చేస్తుందని శ్రీశైలం గౌడ్ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీ పక్రుద్దీన్ గారితో పాటు కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సూర్యగిరి ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కేఎల్ఆర్

### రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరిన నాయకులు



**మహన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం సెప్టెంబర్ 01**
మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న లక్ష్మారెడ్డితో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొన్న తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మహేశ్వరం మండలం తుక్కుగూడ డివిజన్ రావిర్యాల గ్రామం సూర్యగిరి ఎల్లమ్మ తల్లి సన్నిధిలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న లక్ష్మారెడ్డితో కలిసి పాల్గొన్నారు. సూర్యగిరి ఎల్లమ్మ తల్లి సన్నిధిలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు ఎంతో ఆనందంగా ఉండాలని ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఈ సందర్భంగా అమ్మవారిని ప్రార్థించారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు తెలంగాణలో ఎంతో ప్రత్యేకమైన స్థానం ఉంది. గ్రామదేవతగా ఎల్లమ్మ తల్లిని కొలిచే భక్తుల విశ్వాసం తరతరాలుగా కొనసాగుతోంది...ప్రజల విశ్వాసాలకు, మన సంప్రదాయాలకు గౌరవం ఇస్తూ ఎల్లమ్మ తల్లి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజా సంక్షేమం మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నట్లు మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తి, ఆరోగ్యం,ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఎల్లమ్మ తల్లిని ప్రార్థిస్తున్నాము. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలందరికీ శాంతి, సంతోషం, సుభిక్షం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 222 రూట్ లో నైట్ రైడర్ ప్రారంభం..




**మహాన్ న్యూస్ 24/7 సెప్టెంబర్ 1** తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ ఆధ్వర్యంలో ప్రయాణికుల కోసం రాత్రి పూట రవాణా సౌకర్యం కల్పించాలని 222ూ రూట్ కోటి నుండి పఠాన్ చెరువు కి రెండు సర్వీస్ లు, మియాపూర్ డిపో నుండి రెండు సర్వీస్ లు ప్రారంభం చేయడం జరిగింది.. సోమవారం నాడు ముషీరాబాద్ డిపో నుండి రెండు సర్వీస్ లు కోటి, మసాబ్ ట్యాంక్, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, మాదాపూర్, హైటెక్ సిటి, కొండాపూర్, లింగంపల్లి, మీదుగా పఠాన్ చెరువు చేరుకుంటుందని ముషీరాబాద్ డిపో మేనేజర్ విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్, మెకానికల్ ఇంజనీర్ చందర్, కంట్రోలర్ నరేందర్, డ్రైవర్ జగన్నాధం, కండక్టర్ మహేష్ పాల్గొన్నారు

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551